



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక **సూర్య** www.suryaa.com

**ఎన్టీఆర్ కృష్ణా**

సోమవారం 10 నవంబర్ 2025 పేజీలు 8


# అభివృద్ధిలో భాగస్వామ్యులుకండి





**విజయవాడ బ్యూరో, నవంబర్ 9, మేజర్ న్యూస్ :** రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు కార్పొరేషన్ సభ్యులు పూర్తి సహకారం అందించాలని రాష్ట్ర రోడ్లు & భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. నగరంలోని ఆర్ & బి ఇఎన్ సీ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఆర్డీసీ) సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు & భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రహదారులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, గత ఐదేళ్లలో రోడ్లను కనీసం రెన్యువల్ కూడా చేయకపోవడంతో రాష్ట్రంలో వేల కి.మీ రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 5 నెలల కాలంలోనే రూ. 1,081 కోట్ల నిధులతో రాష్ట్రాన్ని గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దామన్నారు. దీనివల్ల కూటమి ప్రభుత్వం,

మిగతా 2లో...

- రూ. 1081 కోట్లతో గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాం..
- ప్రజలపై భారం పడకుండా పిపిపి మోడల్‌తో రహదారుల అభివృద్ధికి చర్యలు...
- రూ. 2,500 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులు చేపట్టాం...
- వెయ్యి కోట్ల పనులకు టెండర్లు పిలిచాం.....
- రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

ఈ మండల విద్యా డిక్టేటర్

# తీరు మారదా?

దీఈఓను ప్రశ్నిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు..?

గతంలో స్పందనలో కలెక్టర్‌కి పీఆర్టీయూ పక్షాన రాష్ట్ర కార్యదర్శి బాజ్జీ, జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహార్ అర్జీ సమర్పణ ?



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్, నవంబర్ 9, మేజర్ న్యూస్ :** ఈ మండల విద్యా డిక్టేటర్ తీరు మారదా? అని, పిఆర్టియు కృష్ణాజిల్లా శాఖ ఆవేదన వ్యక్తం చేస్తోంది. జిల్లా విద్యాశాఖ అధికారికి, ఎన్నోసార్లు మెమోరాండం సమర్పించినప్పటికీ, స్పందన కరువు అవడంతో, ప్రతి సోమవారం నిర్వహించే స్పందన మీ కోసం కార్యక్రమంలో గతంలో కలెక్టర్ కి అర్జీ సమర్పించడం జరిగిందని తెలిపారు. విషయానికి వస్తే కోడూరు, నాగాయలంక మండలాలలో, ఎం ఈ ఓ, విద్యా డిక్టేటర్‌గా వ్యవహరిస్తూ అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని, పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త కూడా సదరు మండల డిక్టేటర్‌కి నోటీసు పంపడం కూడా జరిగిందని పిఆర్టియు జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెద్దిబోయిన శ్రీనివాసరావు, ఎం మనోహర్‌లో తెలియజేశారు. ఆ మండల విద్యాశాఖ అధికారిపై ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడం పట్ల, జిల్లా విద్యాశాఖకు సదరు మండల విద్యాశాఖ అధికారి ముద్దుల అల్లుడయ్యాడేమో? అని పిఆర్టియు జిల్లా శాఖ ఆరోపిస్తోంది. ఈ విషయమే వారు మీడియాతో మాట్లాడుతూ గత ఎనిమిది నెలల క్రితమే జిల్లా విద్యాశాఖ అధికారికి తాము తమ శాఖ పక్షాన రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని, 8 నెలలు పూర్తయినా ఇప్పటికీ

మిగతా 7లో...

# నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటాం

**మంత్రులు కొల్లు రవీంద్ర, కొలుసు పార్ధసారథి**



**మచిలీపట్నం, నవంబర్ 9, మేజర్ న్యూస్ :** తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతును రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకొని అండగా ఉంటుందని రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, కొలుసు పార్ధసారథి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంటి కృష్ణ యాదవ్ గృహంలో రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి సంయుక్తంగా పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మొంథా తుపాను సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో అధికారులందరినీ అప్రమత్తం చేసి తుపాను ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొన్నారన్నారు. ప్రభుత్వం, అవసరమైన చోట్ల పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలను సురక్షితంగా తరలించి తగిన చర్యలు తీసుకుందని మంత్రి గుర్తు చేశారు. పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రతి ఒక్కరికి నిత్యవసర సరుకులు అందించిందన్నారు. తుపాను సమయంలో ఉపాధి కోల్పోయిన తీర ప్రాంతంలోని మత్స్యకార

మిగతా 2లో



# రైతుల సంక్షేమం, అభివృద్దే లక్ష్యం

- గొల్లపూడి ఏ.ఎం.సీలో రూ.1.50 కోట్లతో అంతర్గత రోడ్ల పనులకు శంకుస్థాపన
- ధాన్యం కొనుగోళ్ళ కేంద్రం ప్రారంభం
- ధాన్యాన్ని పరిశీలించిన ఎంపీ కేశినేని, ఎమ్మెల్యేలు బొండా ఉమా, వసంత కృష్ణప్రసాద్

2

(మొదటిపేజీ తరువాయి)

## నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటాం


కుటుంబాలకు 50 కేజీల బియ్యం, పంచదార, కందిపప్పు, నూనె, బంగాళదుంపలు ఒక్కొక్క కేజీ చొప్పున నిత్యావసర సరుకులు అందించిందని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ప్రాథమిక అంచనా ప్రకారం దాదాపు 46 వేల హెక్టార్లలో వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లిందని, మొక్కజొన్న, అపరాలు, మామిడి ఇతర పంటలు దెబ్బతిన్నాయని వివరిస్తూ జరిగిన పంట నష్టానికి క్షేత్రస్థాయిలో ఎన్యూమరేషన్ జరుగుతోందన్నారు. పంట నష్ట అంచన ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి నష్టపోయిన ప్రతి రైతును అన్ని విధాల ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. తుపానుకు నష్టపోయిన ప్రతి రైతుకు గతంలో ఎన్నడూ లేనివిధంగా హెక్టారుకు రూ.25 వేలు నష్ట పరిహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకు ఆయన ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి నియోజకవర్గాల వారీగా ఉన్న సమస్యలను గుర్తించి చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, గత ప్రభుత్వాల కంటే మిన్నగా వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి ప్రజలకు ఎంతో మేలు చేసిందన్నారు. విద్యార్థులకు తల్లికి వందనం, రైతులకు అన్నదాత సుఖీభవ, అధిక మొత్తంలో పింఛన్ల పెంపుదల, కౌలు రైతులకు పెద్ద మొత్తంలో సిసిఆర్సి కార్డుల మంజూరుతో పాటు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేసి అధిక ప్రయోజనం చేకూర్చిందని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్నారన్నారు. మొంథా తుపాను సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ యంత్రాంగాన్ని అన్ని విధాలుగా అప్రమత్తం చేసి తుపాను ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొన్నారని అభినందించారు. సమావేశంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ జెడ్పిటిసి లంకే నారాయణ ప్రసాద్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చాగంటిపాడు శివారు కళ్ళంవారిపాలెం గ్రామానికి కళ్ళం విజయలక్ష్మీకి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 50,028 రూపాయల చెక్కును పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా లబ్ధిదారునికి అందజేశారు. అలాగే చాగంటిపాడు గ్రామానికి చెందిన అవుతు మణికంఠ వెంకట శివారెడ్డి కి 62,816 రూపాయల చెక్కును అందించారు. ఆదివారం ఆయా గ్రామాల్లోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన ఎమ్మెల్యే కుమార్ రాజా స్వయంగా లబ్ధిదారులకు ఈ చెక్కులు అందించి వారి ఆరోగ్య స్థితిగతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు మండల పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరామ ప్రసాద్, పార్టీ నాయకులు కళ్ళెం వంశీకృష్ణారెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన వల్లూరుపాలెం గ్రామంలో కాట్రగడ్డ రవీంద్రబాబు భార్య ఉదయలక్ష్మి పెద్దకర్మ కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం అదే గ్రామంలో సీనియర్ నాయకుడు చిమట గోవర్ధన్ భార్య ఇటీవల మరణించగా వారి గృహమునకు వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార్ రాజా తో పాటు పార్టీ నాయకులు ఈడే రేణుకారావు, చింతపల్లి వెంకటేశ్వరరావు తదితరులతోపాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో భాగస్వాములుకండి

(మొదటిపేజీ తరువాయి)

ఆర్ అండ్ బి శాఖపై ప్రజల్లో సానుకూలత నెలకొందన్నారు. ఇటీవలి తుపాన్ ప్రభావంతో రాయలసీమ ప్రాంతంలో కొంత మేర రహదారులు బాగానే ఉన్నప్పటికీ, ఉత్తరాంధ్ర, కోస్తా, కృష్ణ, గుంటూరు జిల్లాలలో పాడైన రహదారులపై దృష్టి పెడుతున్నామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రహదారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమ కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గతంలో అధ్వానంగా ఉన్న రాష్ట్ర రహదారులకు నేడు మహర్దశ వచ్చిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దాదాపు రూ. 2,500 కోట్ల మేర రహదారుల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మరో రూ.1000 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచి అతి త్వరలో పనులు చేపట్టనున్నామని మంత్రి వివరించారు. ఆర్డీసీ సభ్యులపై రోడ్ల బాధ్యత ఉందని, స్థానికంగా ఆయా సభ్యుల పరిధిలో ఉన్న రహదారుల సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆర్థిక సమస్యలను సమన్వయ పరుచుకుంటూ, నిధులను సమీకరించి రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. రహదారులకు సంబంధించి అనునిత్యం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షలు నిర్వహిస్తూ ఎన్ డి బి, నాబార్డ్ వంటి బ్యాంకులు ద్వారా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి)మోడల్‌తో ప్రజలపై భారం పడకుండా రహదారులను అభివృద్ధి చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఏపీ ఆర్డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ.... నూతన



సభ్యులు వారి పరిధిలో రహదారులను పరిరక్షిస్తూ సమస్యలు ఎదురైతే మంత్రి దృష్టికి తీసుకురావాలన్నారు.

రాష్ట్ర అభివృద్ధిలో సభ్యులు భాగస్వాములు అయి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని చైర్మన్ సభ్యులను కోరారు. అనంతరం మంత్రి సమక్షంలో 16 మంది రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఆర్డీసీ) సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపి, శాలువాతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆర్డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, ఏపీ ఆర్డీసీ ఎండి ఎల్. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం, అభివృద్దే ఎన్డీయే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**గొల్లపూడి ఏ.ఎం.సీలో రూ.1.50 కోట్లతో అంతర్గత రోడ్ల పనులకు శంకుస్థాపన**

**ధాన్యం కొనుగోళ్ల కేంద్రం ప్రారంభం**

**రైతులు విక్రయానికి తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించిన ఎంపీ కేశినేని, ఎమ్మెల్యేలు బొండా ఉమా, వసంత కృష్ణప్రసాద్**





**జి.కొండూరు, నవంబర్ 9, మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమం, అభివృద్దే ఎన్డీయే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.1.50 కోట్లతో అంతర్గత రహదారుల నిర్మాణ పనులకు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ఆదివారం శంకుస్థాపన చేశారు. అలాగే గొల్లపూడి మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, రైతులు విక్రయానికి తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. గొల్లపూడి యార్డ్ లో పలు అభివృద్ది కార్యక్రమలు చేపట్టేందుకు విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, బొండా ఉమామహేశ్వరరావు లకు యార్డ్ చైర్మన్ నర్రా వాసు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ 2014-19 లో వ్యవసాయం మార్కెట్ యార్డ్ లు ఎంతో క్రియాశీలమైన పాత్ర పోషించాయన్నారు. గత ప్రభుత్వం మార్కెట్ యార్డులు నిర్వీర్యం చేయటంతో పాటు, వీటికి ఎలాంటి అధికారులు లేకుండా చేసి మార్కెట్ యార్డ్ పరిస్థితులను దారుణంగా తయారు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కమిటీలను ఏర్పాటు చేసి, యార్డ్ ల అభివృద్ది రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు. గొల్లపూడి మార్కెట్ యార్డ్ కి వివిధ పనుల నిమిత్తం సూమారు పదికోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందని, అందులో భాగంగా కోటి యాభైలక్షల రూపాయాలతో యార్డ్ లో పెండింగ్ లో వున్న అంతర్గత రోడ్లకు శంకుస్థాపన చేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన మార్కెట్ యార్డ్ గా గుర్తింపు పొందిన గొల్లపూడి మార్కెట్ యార్డ్ ను ప్రజలందరికీ ఉపయోగపడే విదంగా అందరితో కలిసి ముందుకు తీసుకువెళతామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ 'రైతులు, ప్రజల బహిరంగ ప్రయోజనాల కోసం ఇక్కడ రూ.10.35 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. మార్కెట్ యార్డుకు శాశ్వతంగా ఆదాయాన్ని సమకూర్చే దుకాణాల సముదాయం, రైతు బజారు కూడా నిర్మాణం పూర్తి కావచ్చునట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో గొల్లపూడి ఏ.ఎం.సి ఎంతో ప్రతిష్టాత్మకంగా కొనసాగుతోందన్నారు. దీనికి భూములు ఇచ్చిన గొల్లపూడి రైతుల త్యాగఫలం స్ఫూర్తిదాయకం అన్నారు. గొల్లపూడి ఏ.ఎం.సి కమిటీని అభినందించారు. కూటమి సర్కారు సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. కొనుగోలు చేసిన రోజుల వ్యవధిలోనే రైతులకు సొమ్ము చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు బంధు ప్రభుత్వంగా నిలిచిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ఎన్నికల హామీలో భాగంగా, రైతులకు రూ. 20,000 ఇస్తామని ప్రకటించగా, మొదటి విడతగా రూ. 7,000 రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అలాగే వ్యవసాయ ఇన్ పుట్ సబ్సిడీని కూడా అందిస్తోందన్నారు. మొంథా తుపాను వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం తక్షణ సహాయంగా ప్రతి కుటుంబానికి రూ. 25,0000 ఆర్థిక సహాయం అందించిందన్నారు. ఉల్లిపాయల ధరలు పడిపోయినప్పుడు, ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేసి, రైతులకు మద్దతు ధరను అందించిందని, అదే విధానాన్ని టమాటాలు, పచ్చిమిర్చి, మామిడికాయలు వంటి ఇతర ఉత్పత్తులకు కూడా అనుసరిస్తోందన్నారు. నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, కొత్త ప్రాజెక్టులను నిర్మించడం, పాత ప్రాజెక్టులను పునరుద్ధరించడం ద్వారా సాగునీటి సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులకు వారి ఉత్పత్తులకు సరైన ధర లభించేలా చూడటానికి, ప్రభుత్వం మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని నిర్ణయించిందని తెలిపారు. రైతులకు ఆర్థిక భద్రత కల్పించడానికి, ప్రభుత్వం వివిధ రకాల బీమా పథకాలను ప్రవేశపెట్టాలని ఆలోచిస్తుందన్నారు. యువతను వ్యవసాయ రంగం వైపు ఆకర్షించడానికి, ప్రభుత్వం వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలను అందించాలని నిర్ణయించిందని, రైతులకు విద్య, ఆరోగ్యం వంటి ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరచడానికి కూడా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, టిడిపి గొల్లపూడి గ్రామ అధ్యక్షుడు నూతలపాటి వెంకటేశ్వరరావు (నారద), విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్లమూడి చలపతిరావు, మాజీ ఎంపిపి జగన్ మోహన్ రావు లతో పాటు గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరక్టర్లు, సభ్యులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# నారాయణలో ఈ కిడ్స్ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్



**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఈ కిడ్స్ విభాగంలో వైస్ ప్రిన్సిపాల్ చిల్లపల్లి రాజేశ్వరి ఆధ్వర్యంలో నర్సరీ, పి పి-1, పి పి -2 తరగతి విద్యార్థులకు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నారాయణ విద్యాసంస్థల సౌత్ కోస్టల్ ఆర్ అండ్ డి హెడ్. మారియా పాట్రిక్ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్లాట్స్ కేటాయించి ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రుల సమక్షంలో మొదటి సెమిస్టర్‌లో నేర్పించిన అన్ని పాఠ్యంశములు విద్యార్థులు చక్కగా మోడల్స్, ఛార్ట్స్ సహాయంతో ఐడెంటిఫికేషన్, ట్రేసింగ్, పిక్చర్ కార్డు రీడింగ్, వర్డ్ కార్డు రీడింగ్, కలర్ ఐడెంటిఫికేషన్,ప్రీ మాత్ కాన్సెప్ట్స్,ఫోనిక్ సౌండ్స్, సైట్ వర్డ్స్,నంబర్స్,స్టోరీ టెల్లింగ్, జనరల్ అవేర్నెస్,రైమ్స్, క్లస్టర్ వర్డ్స్‌ను విపులంగా పిల్లలు ఎంతో చక్కగా తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని రూపొందించిన నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ రమానారాయణకి తల్లిదండ్రులు అభినందనలు తెలియచేసారు. స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్‌ను స్వయంగా నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ రమా నారాయణ జూమ్ కాన్ఫరెన్స్‌లో విద్యార్థులతో వారు నేర్చుకున్న పాఠ్యాంశాలు గూర్చి ప్రశ్నలు అడిగి,జవాబు విని వారిని అభినందించారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. డైరెక్టర్ రామ నారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించాలని భావితరాలకు వారు పునాది రాళ్ళుగా మలచాలని,విద్య బుద్ధులు నేర్పాలని దిశానిర్దేశం చేసారు. విద్యార్థుల తల్లి దండ్రులు మాట్లాడుతూ వారి పిల్లల నైపుణ్య సామర్థ్యాలు పెంచిన నారాయణ పాఠశాల యాజమాన్యం కు ఎంతగానో అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని నారాయణ విద్యాసంస్థల కృష్ణా జిల్లా-2 ఏజిఎం.దాసరి సత్తి రెడ్డి, ఈ కిడ్స్ విభాగం కృష్ణా జిల్లా జోనల్ కోఆర్డినేటర్ చలమలశెట్టి ప్రతిభ వారి నిరంతర పర్యవేక్షణ, తోడ్పాటుతో ఘనంగా నిర్వహించడం జరిగింది. స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ లో పాఠశాల ప్రిన్సిపాల్ జి.ప్రవీణ్ కుమార్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి.బాలాజి,ఈ చాంప్స్ ఉపాధ్యాయులు అంగడాల.లక్ష్మి సాహిత్య, కంచెర్ల, దీప్తి, గంట.హరిప్రియ హిమ బిందు, పేరిచర్ల త్రివేణి భారతి,చోడవరపు హుమా నాగ మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా మహా సుదర్శన యాగం





**గుడ్లవల్లేరు నవంబరు 09 మేజర్ న్యూస్ :** మండలంలోని డోకిపర్రు శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధిలో ఆదివారం మహా సుదర్శన యాగాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఈ మహాయాగాన్ని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలను వేద మంత్రోచ్చరణ నడుమ వేద పండితులు చేపట్టారు. పల్లకీ సేవలో స్వామివార్లకు భక్తులు ఊరేగింపును నిర్వహించారు. అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులకు భారీ అన్నసమారాధన చేపట్టారు. భక్తులెల్లరూ విచ్చేసి కార్యక్రమంలో పాల్గొని తరించి స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ. పి.నాగిరెడ్డి, ప్రసన్న, నాగేశ్వరరెడ్డి, వెంకటలక్ష్మి దంపతులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరాంపురం పి ఎ సి యస్ నూతన కార్యాలయ నిర్మాణానికి రైతుల దాతృత్వం

**రెడ్డిగూడెం, నవంబర్ 9, మేజర్ న్యూస్ :** మండలపరిధిలో గల శ్రీరాంపురం గ్రామంలో ప్రస్తుతం ఉన్న సొసైటీ కార్యాలయ భవనం సిదిలావస్థలోకి వచ్చినందున, నూతన సంఘ కార్యాలయ నిర్మాణం అవసరం తలెత్తిందని, పిఎసిఎస్ అధ్యక్షులు నాదేళ్ల కేసిబాబు అన్నారు. ఈ సందర్భములో శ్రీరాంపురం పిఎసిఎస్ చైర్మన్ నాదెళ్ల చెన్నకేశవరావు (కేసిబాబు), శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ని ఈ విషయం పై కోరగా, ఆయన వెంటనే స్పందించి జిల్లా బ్యాంక్ అధ్యక్షులకు విషయం తెలియజేసి, నూతన భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయుటకు సిఫార్సు చేశారని తెలిపారు. నూతన భవన నిర్మాణానికి అనువైన స్థలం కొరకు పిఎసిఎస్ చైర్మన్ కేసిబాబు, సర్పంచ్, కలిసి స్థల పరిశీలన చేయగా, స్థల వితరణ కు మా గ్రామ రైతు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చిన కీ!శే. బోగోలు సత్యనారాయణ, కీ!శే.సరస్వతి, కీ!శే. బోగోలు పద్మనాభరావు, హైమావతి కుమారులు బోగోలు వెంకట కృష్ణారావు, చంద్రశేఖర్, తమ పూర్వీకులనుండి సంక్రమించిన భూమిలో నుండి 0.12 సెంట్లు స్థలం సొసైటీ నూతన కార్యాలయ నిర్మాణం నిమిత్తం రిజిస్ట్రేషన్ చేశారు. నేడు స్థలం రిజిస్ట్రేషన్ పత్రాలను బోగోలు వెంకట కృష్ణారావు సొసైటీ చైర్మన్ కి శ్రీరాంపురం సర్పంచ్ శ్రీనివాసరావు,, గ్రామ రైతుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, పలువురు రైతులు, సంఘ సభ్యులు, సర్పంచ్, సొసైటీ అధ్యక్షులు, పెద్దలు దాత కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించి, గ్రామ సంఘం అభివృద్ధి పట్ల చూపిన ఔదార్యానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## శ్రీకొండలమ్మను దర్శించుకున్న 6వేల మంది భక్తులు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్** గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఈరోజు ఆదివారం అగుట వలన భక్తులు అధిక సంఖ్యలో షుమారు 6000 మంది భక్తులు శ్రీ అమ్మవారిని ధర్శించుకోని తమ మ్రొక్కుబడులు సమర్పించినారు. మహిళా భక్తులు శ్రీ అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించారు. దేవస్థానము పరిసర ప్రాంతాలు శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించడమైనది. శ్రీ అమ్మవారి దేవస్థానంనకు విచ్చేసిన భక్తులకు తాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు, ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్ పర్యవేక్షించారు. గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ దేవస్థానం పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తమ సిబ్బందిని ఏర్పాటు చేసినారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు తెలియజేసియున్నారు.

## గంగానమ్మ జాతర వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండలం చాగంటిపాడు శివారు కళ్ళంవారిపాలెం గ్రామంలో ఆదివారం జరిగిన గంగానమ్మ జాతర వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గంగానమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత గ్రామస్తులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## వైభవంగా ముక్తాశ్వరుని అన్నాభిషేకం

### 7వేల భక్తులకు అన్నప్రసాదవితరణ



**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్:** వ్యవసాయశ్రేయస్సుతో పంటలు సంవృద్ధిగా పండి ప్రజలందరికీ ఆహారభద్రత కలిగేలా ముక్తేశ్వరుడు అనుగ్రహించాలని కోరుతూ అన్నాభిషేకం నిర్వహించడం జరుగుతుందని అర్చకులు సీతారామయ్య,శ్యామ్ తెలిపారు. బాపులపాడు మండలం పెరికీడు గ్రామంలోని పంచాయతీ క్షేత్రమైన శ్రీ ముక్తి కాంత సమేత ముక్తేశ్వరస్వామి వారి ఆరుద్ర జన్మనక్షత్రం సందర్భంగా వేదమం త్రోచ్చారణల మధ్య అన్నాభిషేకం అంగరంగ వైభవంగా ఆదివారం నిర్వహించారు. కృషా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు,దాతలు ప్రత్యేకపూజలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు పెరికీడు, హనుమాన్ జంక్ష న్ చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్తీక మాసం సందర్భంగా అక్టోబర్ 22న ప్రారంభమైన పూజా కార్య క్రమాలు నవంబర్ 21వ తేదీ వరకు జరుగుతాయని అలాగే నవంబర్ 18 వ తేదీ మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 6 గంటల కు దశ సహస్ర దీపాలంకరణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. తదనంతరం 7వేల మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసి నక్కా బాబు,తదితర కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి




**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్:** బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని పెద్ద చెరువులో ప్రమాదవశాత్తు పడి వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం జరిగింది. వీరవల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాల్వ ముత్యాలరావు(48) చేపల చెరువుపై కాపలాగా పనిచేస్తుంటాడని, గుండెపోటు రావడంతో చెరువులో పడి మృతి చెందినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడయినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులని తెలిపారు. గత కొంత కాలంగా చేపల చెరువుకు కాపలాగా ముత్యాలరావు పనిచేస్తున్నాడని, ఆదివారం ఉదయంచెరువును పరిశీలించే నిమిత్తం వెళ్లగా హటాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడిక్కడే కుప్పకులిపోయి చెరువులో పడి మృతి చెందాడని తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు ఎస్సై శ్రీనివాస్ సిబ్బం దితో కలిసి మృతదేహాన్ని వెలికి తీసి గన్నవరం ప్రభుత్వ అసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కుమారుడి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## డ్యూటీలో ఉండగా ఎస్సై గుండెపోటుతో మృతి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** చిలకలపూడి ఎస్సైగా పనిచేస్తున్న ఆర్ ఎస్ రంగనాథరావు గుండె పోటుతో ఆదివారం మృతి చెందారు. రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ఎస్కార్ట్ డ్యూటీలో మచిలీపట్నం నుండి నూజివీడుకి వెళ్తున్న గుడివాడ దగ్గర మార్గమధ్యలో అనారోగ్యానికి గురయ్యారు వెంటనే సమీపంలోని గుడివాడ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. నాలుగు నెలల క్రితం వరకు భీమవరంలో పనిచేసి మచిలీపట్నం వచ్చిన ఎస్సై మంచి క్రమశిక్షణ గల పోలీస్ గా పని చేస్తూ ఎందరికో ఆదర్శంగా ఉన్న రంగనాథ్ మృతి పట్ల పోలీస్ అధికారులు విచార వ్యక్తం చేశారు.

## గుడ్లవల్లేరులో అయ్యప్ప భారీ పడిపూజ



**గుడ్లవల్లేరు నవంబరు 09 మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు సంతరోడ్డులోని చిలంకుర్తి అశ్విని, వేంకటేశ్వరరావు స్వాములు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామివారి భారీ పడిపూజను కేరళ సాంప్రదాయ పద్ధతిలో చేపట్టారు. అనంతరం జరిగిన భజన అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వేలాది మంది అయ్యప్ప మాలధారులు, భవానీలు పాల్గొని భిక్షను ఆరగించారు.

# త్యాగానికి ప్రతీక డీఆర్కే ప్రసాద్- పద్మావతి దంపతులు

మూడు స్మశానాలు అభివృద్ధి చేసిన డీఆర్కే దంపతులు ప్రశంసనీయులు

చల్లపల్లి గ్రామ అభివృద్ధికి విస్తృత కృషి చేస్తున్నాం

స్వచ్ఛ సుందర చల్లపల్లి 11ఏళ్ళు పూర్తి వేడుకలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ పీ.కృష్ణయ్య, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





**చల్లపల్లి మేజర్ న్యూస్ :** పదకొండు సంవత్సరాల నుంచి నిస్వార్థంగా శ్రమిస్తున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్ – డాక్టర్ పద్మావతి దంపతులు త్యాగానికి ప్రతీకలు అని, స్వచ్ఛ కార్యకర్తలు సేవకు ప్రతిరూపాలు అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రశంసించారు. ఆదివారం ఉదయం చల్లపల్లిలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం చేపట్టి 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రథసారథులు డీఆర్కే ప్రసాద్ – పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో చేపట్టిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి.కృష్ణయ్య, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏవి గురవారెడ్డి, డాక్టర్ కాలేషా వలి విచ్చేశారు. చల్లపల్లిలో జాతీయ రహదారిపై గ్రామ ముఖ ద్వారం వద్ద డాక్టర్ పద్మావతి ఆధ్వర్యంలో రూ.లక్షన్నర వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన నూతన స్ట్రీట్ లైట్లను ప్రారంభించారు. పద్మావతి హాస్పిటల్ రోడ్డులో మన కోసం మనం ట్రస్ట్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన రహదారి వనం, సెల్ఫీ పాయింట్, వాటర్ ఫౌంటైన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎన్టీఆర్ పార్కులో మరుగుదొడ్లు, తరిగోపుల ప్రాంగణంలో ఆహ్లాదభరితమైన పార్కులాంటి స్మశానం, ఆదాయ వనరుగా అభివృద్ధి చేసిన డంపింగ్ యార్డ్ సందర్శించి ఆశ్చర్య చకితులు అయ్యారు. ఒక స్మశానం ఇలా అందంగా ఆహ్లాదకరంగా మొక్కలతో నిండి ఉండడం అద్భుతం అన్నారు. ఆ విధంగా తీర్చిదిద్దిన రూపకర్త డాక్టర్ డీఆర్కే ప్రసాద్– డాక్టర్ పద్మావతి దంపతులను, స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలను చైర్మన్ అభినందించారు. స్వచ్ఛ సుందర చల్లపల్లిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్క గ్రామం సుందరంగా తయారు కావాలన్నారు. స్వచ్ఛమైన గాలి ఆరోగ్యకరమైన జీవనానికి తోడ్పాటునందిస్తుందని పేర్కొన్నారు. డంపింగ్ యార్డులో స్వచ్ఛ సుందర చల్లపల్లి ఫోటో పాయింట్ ఆవిష్కరించారు. నారాయణరావు నగర్ కాలనీలోని ముస్లిం స్మశాన వాటికలో డాక్టర్ తరిగోపుల పద్మావతి ఆర్థిక సహాయం రూ.11.50లక్షలతో నూతనంగా నిర్మించిన ముఖద్వారం, గేట్లు, జనాజా నమాజ్ షెడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ చినుకులా మొదలై సాగరంలా మారిన స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో స్వచ్ఛభారత్ కార్యక్రమానికి విశేష ప్రోత్సాహం లభించిందని, డి.ఆర్.కె ప్రసాద్ – పద్మావతి దంపతులను సీఎం చంద్రబాబు ఒకసారి ఆహ్వానించి అభినందించడంతోపాటు, స్వయంగా చల్లపల్లి వచ్చి సభలో ప్రశంసలు కురిపించారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో అలాంటి ప్రోత్సాహం లేకుండా పోయిందన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తోందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా "మన నది – మన నుడి" కార్యక్రమం చేపట్టారని, జనసైనికులు తలచుకుంటే ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం అమలు ద్వారా గ్రామాల రూపురేఖలు మారుతాయన్నారు.

కూటమి ప్రభుత్వంలో చల్లపల్లిలో ఉపాధి నిధులు రూ.కోటితో సీసీ రోడ్ల నిర్మాణం చేశామన్నారు. మరో రూ.కోటి మంజూరు చేసి గ్రామస్తుల ప్రాధాన్యతకు అనుగుణంగా రోడ్లు అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్ – డాక్టర్ పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో గ్రామంలోని రెండు హిందూ స్మశాన వాటికలు, ముస్లిం స్మశాన వాటికలను సమగ్ర అభివృద్ధి మహోన్నత సేవా కార్యక్రమం



అని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అభినందించారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పీ.కృష్ణయ్య మాట్లాడుతూ పదకొండు సంవత్సరాల నుంచి 150 మందికి పైగా స్వచ్ఛ కార్యకర్తలు గ్రామం కోసం చేస్తున్న కృషి అనితర సాధ్యం అన్నారు. రాష్ట్రంలో 16 వేల గ్రామాలు ఉంటే ఇలాంటి స్ఫూర్తిదాయక గ్రామం మరొకటి తనకు కనిపించలేదన్నారు. ఈ స్థాయిలో మహోన్నత సేవ, అభివృద్ధి కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగాలంటే, గ్రామ పెద్దలు, ప్రముఖుల నుంచి నిధులు సమీకరించి కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని సూచించారు. డీఆర్కే ప్రసాద్– పద్మావతి తమ స్వంత డబ్బు ప్రతి ఏటా లక్షల్లో ఖర్చుపెట్టి ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం స్ఫూర్తిదాయకం అయినప్పటికీ, కార్పస్ ఫండ్ ఏర్పాటు అత్యంత అవసరం అని తెలిపారు. ప్రముఖ వైద్యులు కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ ఏవీ గురవారెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం మరింత ప్రభావవంతంగా నిర్వహించేందుకు కార్పస్ ఫండ్ ఆవశ్యకత వివరించారు. తనవంతుగా రూ.రెండు లక్షలు విరాళం ప్రకటించారు. డాక్టర్ కాలేషా వలి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధన ప్రకారం నలుగురు నడిచే దారిలో ఉన్న చెత్తను తొలగిస్తే దానం చేసిన పుణ్యం వస్తుందన్నారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమానికి తన వంతుగా రూ.లక్ష విరాళం ప్రకటించారు. డాక్టర్ డీఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో ఐదు వేల గృహాలు ఉన్నాయని, మరుగుదొడ్లు లేని 512 ఇండ్లన్నిటికీ మరుగుదొడ్లు నిర్మించి ఇచ్చామన్నారు. ఇతర ప్రాంతాల నుండి గ్రామానికి వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలని ఉద్దేశంతో నాలుగు ప్రజా మరుగుదొడ్లను కూడా నిర్మించి నిర్వహిస్తున్నామన్నారు. గ్రామంలో మూడు స్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్ సుందరంగా అభివృద్ధి పరిచామన్నారు. ఇంట్లో చెత్త వీధిలో వేయకుండా ప్రతి ఒక్కరు తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి పంచాయతీ వారికి అందించేలా కృషి చేశామన్నారు. తడి చెత్తను సాధ్యమైనంత వరకు కంపోస్టు ఎరువుగా తయారు చేస్తున్నామన్నారు. పొడి చెత్తను వేరు చేసి రీసైక్లింగ్ చేయాలని ప్రధాన ఉద్దేశంతో కృషి చేస్తున్నామన్నారు. గ్రామంలోని ఉద్యోగులు, వ్యాపారస్తులు, డాక్టర్లు తదితర వివిధ రకాల వృత్తులలో ఉన్న వారందరూ గ్రామం బాగు కోసం ప్రతిరోజు తెల్లవారుజామున లేచి 4:30 నుంచి 6:00 గంటల వరకూ గంటన్నర సేపు స్వచ్ఛందంగా స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలుగా ముందుకు వచ్చి స్వచ్ఛత కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. మొదట్లో తాము మురికి కాలువలను కూడా శుభ్రపరిచే వారమని ఆ తదుపరి గ్రామపంచాయతీ వారే సజావుగా నిర్వహిస్తున్నారన్నారు. ఊరికి సరిపడినంత పారిశుధ్య సిబ్బంది లేరని, వారికి కొన్ని సమస్యలు ఉన్నాయని అయినా గ్రామంలో అన్ని పారిశుధ్య కార్యక్రమాలు తాము స్వచ్ఛందంగా చేపట్టామన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్త శ్రీనివాస్ చెట్ల ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి ఒక్క ఉద్యోగి తనకు ఇంక్రిమెంట్ వచ్చిన, పదోన్నతి వచ్చిన ఒక మొక్కను నాటాలని, ప్రజలందరూ స్వచ్ఛమైన గాలి పీల్చేందుకు మొక్కలను విరివిగా నాటాలని పిలుపునిస్తూ ఒక పాటను ఎంతగానో ఆకట్టుకునే విధంగా పాడడంతో చైర్మన్ చాలా బాగుందని అభినందించారు.

### చెత్తను కాల్చవద్దు: చైర్మన్

ఈ సందర్భంగా డంపింగ్ యార్డులో కాలుతున్న చెత్తను కాలుష్య మండలి చైర్మన్ కృష్ణయ్య పరిశీలించి, ఇంతటి స్ఫూర్తివంతమైన గ్రామంలో చెత్తను కాల్చవద్దని సూచించారు. డంపింగ్ యార్డులో పేరుకుపోయిన వ్యర్థాల గుట్టను నెలరోజుల లోపల బయటకు తరలించే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్ డైరెక్టర్ బోలెం నాగమణి, చల్లపల్లి గ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనందకుమార్, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఇంజినీరు శ్రీనివాస్, డీఆర్ఓ సీసీ తూము వెంకటేశ్వరరావు, ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, కోఆప్షన్ సభ్యులు షేక్ నబీఘోరి, పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు, మోర్ల శివ, నాదెళ్ల వేణు, పలువురు స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో క్షేత్ర పర్యటనకు ట్రైయినీ ఐఏఎస్‌లు

## మార్గనిర్దేశనం చేసిన కలెక్టర్ డా. జ.లక్ష్మీశ



**ఎన్టీఆర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** క్షేత్ర పర్యటనలో భాగంగా ట్రైనీ ఐఏఎస్ లు జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భౌగోళిక, సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక పరిస్థితులపై అవగాహన పెంపొందించుకోవాలని.. ఈ అవగాహన మున్ముందు విధి నిర్వహణకు ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ముస్సోరి లోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్లో శిక్షణ పొందుతున్న 20 మంది ట్రెయినీ ఐఏఎస్ అధికారులు మూడు బృందాలుగా ఈ నెల 10వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఎన్టీఆర్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ట్రెయినీ ఐఏఎస్ లకు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదివారం కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి సమావేశం నిర్వహించి.. ఫీల్డ్ స్టడీ అండ్ రీసెర్చ్ ప్రోగ్రామ్ (ఎఫ్ఎస్ఆర్పీ) కింద ఆరు రోజుల క్షేత్ర పర్యటనను విజయవంతంగా పూర్తిచేసేందుకు మార్గనిర్దేశనం చేశారు. జిల్లా భౌగోళిక పరిస్థితులు, మండలాలు, గ్రామాల వివరాలతో పాటు సాంస్కృతికంగా, పర్యాటకంగా కీలక ప్రాంతాల గురించి వివరించారు. నిర్దేశ టూర్ షెడ్యూల్‌కు అనుగుణంగా జరిగే క్షేత్ర పర్యటనలో రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్, పోలీస్, విద్య, వైద్య ఆరోగ్యం... ఇలా వివిధ శాఖల అధికారులతో సమావేశాలతో పాటు స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధన దిశగా క్షేత్రస్థాయిలో ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై అవగాహన పెంపొందించేలా నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు, ఆసుపత్రులు వంటి వాటి సందర్శనతో పాటు స్వయం సహాయక సంఘాలు, హస్తకళాకారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తదితరులతో సమావేశాలతో ఆయా ప్రాంతాల సంస్కృతీ సంప్రదాయాలు, సామాజిక ఆర్థిక పరిస్థితులు, సహజ వనరుల నిర్వహణ తదితరాల పైనా అవగాహన పెంపొందించుకునేలా చూడాలన్నారు. సమావేశంలో డీఆర్ఎఏ పీడీ ఏఎన్ఏవీ నాంచారరావు, డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దత్తాశ్రమంలో బ్రాహ్మణ కార్తీక వన సమారాధన



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన స్థానిక దత్తాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. బ్రాహ్మణ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఆదివారం బుట్టాయిపేట శ్రీ దత్తాశ్రమంలో బ్రాహ్మణ కార్తీక వన సమారాధన కార్యక్రమం లోక శాంతి కోసం ప్రత్యేక పూజలు, వివిధ రకాల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ వారిచే ఇస్తున్న లోన్లు, వివిధ రకాల పథకాలు అమలు చేస్తున్న కరపత్రాలను గొర్రెపాటి గోపీచంద్, బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్, బ్రాహ్మణ సంఘం నాయకులు ఆవిష్కరించి, కరపత్రాలను పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్చకుల జీతాలు పెంచారని, హిందూ ధర్మ పరిరక్షణలో బ్రాహ్మణుల పాత్ర కీలకమైనదని, దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందన్నారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బ్రాహ్మణ కార్పొరేషన్ కు పూర్వవైభవం తెచ్చేలా కృషి చేస్తోందన్నారు. చనిపోయిన పేద బ్రాహ్మణులకు మట్టి ఖర్చుల కింద పదివేల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా అరుంధతి సూక్ష్మ రుణ పథకం, అర్చక మిత్ర పథకం, పురోహితమిత్ర పథకం, బ్రాహ్మణ ఎంప్లాయిస్ కొరకు పర్సనల్ లోన్స్, ఉన్నత విద్య కొరకు బ్రాహ్మణ విద్యార్థులకు లోన్లు బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా అమలు చేయడం జరుగుతోందన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర సహకారంతో బ్రాహ్మణ సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు.బ్రాహ్మణ సంఘం నాయకులు, కందుకూరి సత్యనారాయణ, కానుకొలను ఫణి కిరణ్ శర్మ, మోపర్తి సుబ్రమణ్యం, జమ్మలమడక సేతురామయ్య, అంబటిపూడి సుబ్రహ్మణ్యం, కాపవరపు చంద్రశేఖర్, కామశాస్త్రి, వడ్లమన్నాటి మారుతి దివాకర్, కావూరి రాధాకృష్ణమూర్తి, నందూరి సదాశివ రావు, నామేశ్వరరావు, చోడవరపు దేవి నాగలక్ష్మి ప్రసూన, పి.విమల గాయత్రి, ఎం. ఉమాదేవి పాల్గొన్నారు.

# కాపు యువ సేన ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వన సమారాధన







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కనీవినీ ఎరుగని రీతిలో నగరంలో కాపు యువసేన ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధన ఘనంగా నిర్వహించారు. పార్టీలకతీతంగా కాపు కార్తీక వన సమారాధనకు కాపులంతా జిల్లా నలుమూలల నుండి తరలివచ్చారు. స్థానిక చిలకలపూడి కొండపల్లి ఎస్టేట్స్‌లో ఉదయం ఎనిమిది గంటలకు కార్తీక వన సమారాధన కార్యక్రమం ప్రారంభమై, సాంస్కృతిక కార్యక్రమాలతో, కేదారేశ్వర వ్రత కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 40,000 మంది పైన కాపులు హాజరైనట్లుగా అంచనా. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గనులు భూగర్భ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, పాల్గొని కాపు కళ్యాణ మండపానికి రూ.10 లక్షల విరాళం ప్రకటించారు. అలాగే డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ కాపు కళ్యాణమండపం నిమిత్తం 10 లక్షల రూపాయలు విరాళం ప్రకటించారు. కాపు కార్తీక మాస వన సమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫ్లోర్ లీడర్ సోము వీర్రాజు, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, కమిటీ నాయకులు పెద్ద ఎత్తున కాపులు, యువ నాయకులు, మహిళలు, పాల్గొన్నారు. హాజరైన వారికి చక్కని విందు ఏర్పాట్లు చేశారు.

# ప్రకృతిని పరిరక్షించడమే వనసమారాధనల ప్రధాన ధ్యేయం



## అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వనసమారాధన

## ముఖ్యఅతిథులుగా ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు బొండా, వసంత హాజరు

## గానుగ పరిశ్రమ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి

## సానుకూలంగా స్పందించిన ప్రజాప్రతినిధులు

**గొల్లపూడి మేజర్ న్యూస్ :** ప్రకృతిని పరిరక్షించడమే వనసమారాధనల ప్రధా న ధ్యేయమని ప్రకృతిని మనం ఎంత ప్రేమిస్తే అది మానవులకు అంత మేలు చేకూరుస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో ఆదివారం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని ఎస్.కె.సి.వి ట్రస్ట్ ప్రాంగణంలో కార్తీకవన సమారాధన, వనభోజన కార్యక్రమాన్ని ముఖ్యఅతిథులుగా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఫౌండర్, అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గ్రోసు గోపాల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సమాజ సమైక్యతకు, మానవ సంబంధాలు పెంపొందించుకోవడానికి కార్తీక సమారాధనలు దోహదపడతాయన్నారు. తమ కులవృత్తి అయిన గానుగ పరిశ్రమ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేసి జీవనోపాధి కల్పించాలని అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం నాయకులు ఎంపీ కేశినేని శివనాథ్ తో పాటు ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ల కు వినతి పత్రం అందజేశారు. వారి అభ్యర్థన పై ప్రజాప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు,గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్రా వాసు, గొల్లపూడి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మైనపల్లి రాజ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ గంగానమ్మ సంబర మహోత్సవాలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** దశాబ్దాల చరిత్ర కలిగిన గుడ్లవల్లేరు శ్రీ గంగానమ్మ అమ్మవారి సంబర మహోత్సవ వేడుకలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు సంబరాల్లో అత్యధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. దేవస్థాన అభివద్ధి కమిటీకి చెందిన ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కొసరాజు బాపయ్యచౌదరి, నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా, డైరెక్టర్లు వల్లభనేని కష్ణప్రసాద్(నాని), పోలవరపు వెంకట్రావు, మురాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## సందడిగా కార్తీక వనసమారాధన

**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** భవిష్యత్తు తరాల వారికి నైతికబలంలో కూడిన ఐక్యతను పెంపొందించేలా కుటుంబసభ్యులతో కూడిన వనసమారాధన దోహదపడతాయని కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. బాపులపాడు మండలం వేలేరు గ్రామంలో వేముల పల్లి శ్రీనివాసరావు తోటలో ఉదయపునడకమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుటుంబాలతో కూడిన వనసమారాధన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్తీకమాసంలో నిర్వహించే ఆధ్యాత్మికతతో కూడిన వన సమారాధనతో కుటుంబాల మధ్య సంబంధబాంధవ్యాలు బలపడటంతో పాటు ఐక్యత పరిఢవిల్లుతుందన్నారు. విశ్రాంత వ్యాయామోపాధ్యాయుడు అక్కినేని రాఘవేంద్రరావు, సుబ్బారావు, నాగమణి ఆధ్వర్యంలో మహిళలకు, చిన్నారులకు ఆటలు,పాటల పోటీలు నిర్వహించగా విజేతలకు చైర్మన్ చలసాని చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. చిన్నారులు చేసిన నాట్యం, పాటలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. యలమంచలి శ్రీరామచంద్ర మూర్తి, నందిగం స్వామి,రంగారావు, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. గన్నవరం మార్కెట్ యార్డు డైరెక్టర్ గార్లపాటి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో వేలేరు తోటలో ఏర్పాటు చేసిన వనసమారాధనలో యార్లగడ్డ సతీష్, అట్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మ శాలీయుల కార్తీక వనసమారాధనలో ఎమ్మెల్యే



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పద్మశాలీయుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. మైలవరంలో ఆదివారం జరిగిన పద్మ శాలీయుల కార్తీక వనసమారాధనలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ ఐకమత్యంగా ఉండి ఆహ్లాదకరమైన వాతావరణంలో కార్తీక వనసమారాధనలో పాల్గొనటం ముదావహం అన్నారు. శివునికి ప్రీతిపాత్రమైన ఈ కార్తీక మాసంలో సంప్రదాయం ప్రకారం వనసమారాధన నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మైలవరం నియోజకవర్గంలో తనను మీలో ఒకనిగా ఆదరించి, అక్కున చేర్చుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మీకు ఏ సమస్య వచ్చినా అండగా నిలబడతానని పేర్కొన్నారు. పద్మశాలియుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి ఘనస్వాగతం లభించింది. జనసేన జిల్లా పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

# మైలవరంలో కాపు సామాజిక వర్గానికి సముచిత స్థానం



## మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

## కాపు కళ్యాణ మండపానికి రూ.10 లక్షల విరాళం

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. మైలవరం పట్టణంలో నిర్మించనున్న కాపు కళ్యాణ మండప నిర్మాణానికి వంగవీటి రంగా పేరుతో రూ.10 లక్షల విరాళాన్ని ప్రకటించారు. మైలవరంలో శ్రీ కృష్ణదేవరాయ ఛారిటబుల్ సొసైటీ మైలవరం పట్టణ కాపు సంఘం కార్తీక వనసమారాధన కార్యక్రమంలో జనసేన జిల్లా పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ పేదల పక్షపాతి, ఆంధ్ర రాష్ట్ర ప్రజల సంపద అయిన మైలవరం పట్టణంలో దివంగత వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని నెలకొల్పిన అవకాశం తనకు ఇవ్వడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. మైలవరం నియోజకవర్గ పరిధిలో కాపు సామాజిక వర్గానికి తగు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు. అందరం అన్నదమ్ముల్లా కలిసి మెలిసి మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదామని పేర్కొన్నారు. ఎటువంటి విభేదాలు లేకుండా అందరం సమైక్యంగా ముందుకు వెళ్ళాలని, జాతి నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**పెడన, మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోల కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కూటమి ప్రభుత్వ నాయకులు కోరారు. ఈ మేరకు బుద్ధాలపాలెం బొర్రపోతుపాలెం పంచాయతీల పరిధిలో సచివాలయం ధాన్యం కొనుగోలు కేంద్రంను కూటమి నాయకులు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ కన్వీనర్ తలారి సోమశేఖరరావు నీటి సంఘం ప్రెసిడెంట్ కె.పి.రామస్వామి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కొక్కు లక్ష్మణ్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొక్కు ప్రభావతి టీడిపి అద్యక్షులు కాగిత శ్రీరామ్ వన్నం సునీల్ టీడీపీ గ్రామ ప్రధాన కార్యదర్శిలు మట్టా చింతయ్య కొక్కు అంజి జనసేన నాయకులు విష్ణు మట్టా రాజేష్ టీడిపి నాయకులు కాగిత మురళి మహేష్ ఆకిరెడ్డి నరేష్, కూటమి నాయకులు సచివాలయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 10 వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.

## రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ అమలు చేయాలని డిమాండ్



**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** పట్టణంలో అఖిల భారత యాదవ సంఘం జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ పర్యటించారు. నియోజకవర్గంలోని యాదవ ప్రముఖులను ఆదివారం మధ్యాహ్నం శ్రీకృష్ణ డాల్ఫిన్ రెస్టారెంట్ ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యాదవ కార్పొరేషన్ తక్షణమే అమల్లోకి తేవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవులంతా ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యాదవ సంఘం ప్రముఖులు పచ్చిపాల నాగేశ్వరరావు యాదవ్, శీలం నాగయ్య, న్యాయవాది మెట్టెల వీరాంజనేయులు, మార్తి వీర కృష్ణ యాదవ్, కౌన్సిలర్లు గొట్టే నాగరాజు, పేరమ్ సైదేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గీత కార్మికుడు మృతి



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నిడుమోలుగ్రామ శివారు వీరాయిలంక గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు నారగాని వెంకటేశ్వరరావు ( 55) గత వారం క్రితం ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో మునుగుడు పాము కాటుకు గురికావడంతో చికీత్స నిమిత్తం బంధువులు మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతి చెందిన గీత కార్మికుడు అయినా వెంకటేశ్వరరావు కు ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. వెంకటేశ్వరావు భౌతికాయాన్ని ఆదివారం ఉదయం వీరాయిలంక గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకా రామచంద్రరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు పామర్తి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు మురాల అచ్చేశ్వరావు, పామర్తి చినబాబు, సిపిఎం పార్టీ నిడుమోలు శాఖ కార్యదర్శి ఉప్పలపు వెంకటాద్రి, పార్టీ సభ్యులు మద్దుల బసవరావు, కొనకళ్ల రాంబాబు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

# జాతీయ అర్బన్ కాన్‌క్లేవ్ 2025 - ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ప్రశంసలు









**జగ్గయ్యపేట నవంబర్ 9 మేజర్ న్యూస్ :** జాతీయ అర్బన్ కాన్‌క్లేవ్ 2025 రెండవ రోజు ఆదివారం ఢిల్లీలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా టోఖాన్ సాహూ, భారత ప్రభుత్వ గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ రాష్ట్ర మంత్రి హాజరై, పట్టణ పాలన, వలయ ఆర్థిక వ్యవస్థ, గృహ వ్యవస్థల అభివృద్ధి వంటి అంశాలపై విశ్లేషణాత్మక చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలు జాతీయస్థాయిలో ప్రత్యేక ప్రశంసలు అందుకున్నాయి. ముఖ్యంగా వన్ ఫ్యామిలీ వన్ ఇంటర్ప్రినర్ "మహిళా శక్తి భాగస్వామ్యం మెప్మా ద్వారా", వాట్సాప్ గ్రీవెన్స్", "అమరావతి అర్బన్ ప్లానింగ్" వంటి కార్యక్రమాలు ఆధునిక పట్టణ పాలనలో ఆదర్శంగా నిలిచాయని నిపుణులు అభిప్రాయపడ్డారు.జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఈ సమావేశంలో చురుకుగా పాల్గొని "ల్యాండ్ టోకనైజేషన్ సిస్టమ్" అనే ఆధునిక సాంకేతిక విధానంపై తన ఆలోచనలు పంచుకున్నారు. ఆయన వివరించినట్లుగా, ఈ విధానం ద్వారా భూమి యాజమాన్యాన్ని డిజిటల్ రూపంలో నమోదు చేసి పారదర్శకత పెంచి, అంతర్జాతీయ పెట్టుబడులను రాష్ట్రంలోకి ఆకర్షించవచ్చని చెప్పారు. ఈ అంశంపై ఆయన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య కార్యదర్శి డా. సమీర్ శర్మ, వరల్డ్ బ్యాంక్ లీడ్ అర్బన్ స్పెషలిస్ట్ డా. బాలకృష్ణన్ మేనన్లతో లోతైన చర్చలు జరిపారు.డా. బాలకృష్ణన్ మేనన్ మాట్లాడుతూ, "అమరావతికి వెన్నెముకగా నిలిచిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రపంచం మొత్తం చూసే విధంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతారు. అభివృద్ధి, సాంకేతికతలో ఆయన ముందుచూపు నిజంగా ప్రశంసనీయమైనది" అని అన్నారు. ఈ సందర్భంగా మరో గర్వకారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ నగరానికి జాతీయ స్థాయిలో '7 స్టార్ క్లీన్లినెస్ రేటింగ్' లభించింది. ఇది ప్రజల భాగస్వామ్యం, ప్రభుత్వ పట్టణ పరిశుభ్రత పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర "ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ గర్వకారణం. ఈ విజయానికి కారణమైన మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, పట్టణాభివృద్ధి మంత్రి పి. నారాయణకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. రాఘవేంద్ర మాట్లాడుతూ పట్టణ పాలన అనేది ప్రతి విజయవంతమైన నగరానికి హృదయం అని అన్నారు. భవనాలు, రహదారులు నగరాన్ని ఆకర్షణీయంగా మార్చినా, మంచి పాలన నగరానికి ఆత్మ అని చెప్పారు. ప్రజలకు సమాన అవకాశాలు, పారదర్శకత, నమ్మకం కలిగినప్పుడు నగర అభివృద్ధి స్థిరంగా ఉంటుందని వివరించారు. జగ్గయ్యపేటలో ప్రజల కేంద్రంగా, సాంకేతికత ఆధారంగా పాలనను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ప్రజలకు సులభంగా సేవలు అందించేందుకు వాట్సాప్ ఆధారిత ఫిర్యాదు వ్యవస్థను ప్రవేశపెట్టామని, అందిన ప్రతి ఫిర్యాదును 48 గంటల్లో పరిష్కరిస్తున్నామని చెప్పారు. చిన్న పట్టణాలు నిధులు, సిబ్బంది కొరత వంటి సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ, సాంకేతికతను ఉపయోగించి వాటిని అధిగమిస్తున్నామని చెప్పారు. జగ్గయ్యపేటలో నీటి సరఫరా వ్యవస్థను ఆటోమేషన్ ద్వారా ఆధునికీకరించడం, వ్యర్థ నిర్వహణలో స్థానిక యువతను భాగస్వామ్యం చేయడం వంటి పలు చర్యలు చేపట్టామని వివరించారు.రాఘవేంద్ర ప్రధాని నరేంద్ర మోడీ జీ "వికసిత్ భారత్ 2047" విజన్‌కి ప్రేరణగా, అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాంకేతికత ఆధారిత అభివృద్ధి దృష్టితో ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ పాలనను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.ఆయన పీఎం అవాస్ యోజన, అమృత్ 2.0, స్వచ్ఛ్ భారత్ మిషన్, స్మార్ట్ సిటీస్ మిషన్, నేషనల్ అర్బన్ డిజిటల్ మిషన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు పట్టణాభివృద్ధికి దిశానిర్దేశం చేస్తున్నాయని చెప్పారు.పట్టణ పాలన అనేది కేవలం నగర నిర్వహణ కాదు, అది నగర భవిష్యత్తును నిర్మించేది. వికసిత్ భారత్ 2047 సాధనలో ప్రతి పట్టణం, ప్రతి పౌరుడు పాత్ర పోషించాలి. పట్టణ పాలన ప్రజల కోసం, ప్రజలతో ఉండాలని మనమందరం కృషి చేయాలి" అని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) కి,, సీడీఎంఏ డా. పి. సంపత్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.కాన్‌క్లేవ్‌లో "పట్టణ స్థానిక సంస్థల సామర్థ్యవృద్ధి" అనే అంశంపైనా విశ్లేషణాత్మక చర్చ జరిగింది. వికసిత్ భారత్ 2047 దిశగా మున్సిపల్ సంస్థలలో నైపుణ్యాలు, నాయకత్వం, సాంకేతికతను పెంపొందించడం అత్యవసరమని నిపుణులు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దూరదృష్టి నాయకత్వాన్ని ప్రశంసిస్తూ, దేశవ్యాప్తంగా పట్టణాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలుస్తోందని అభిప్రాయపడ్డారు.ఈ కాన్‌క్లేవ్‌లో చర్చలు, సూచనలు దేశవ్యాప్తంగా పట్టణాభివృద్ధికి కొత్త దారులు చూపించాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చూపుతున్న దిశ వికసిత్ భారత్ 2047 సాధనకు ఆదర్శంగా నిలుస్తోందని నిపుణులు పేర్కొన్నారు.



## దాతృత్వంతో ఇల్లు నిర్మించి ఇవ్వడం అభినందనీయం

**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ కారణంగా కూలిపోయిన ఇంటి స్థానంలో బాధితురాలికి నూతన గృహాన్ని నిర్మిస్తున్న దాతను స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అభినందించారు. మండల పరిధిలోని పెనుమత్స గ్రామంలో తుఫాను కారణంగా కొల్లూరు బేబి అనే మహిళకు చెందిన ఇల్లు పూర్తిగా కూలిపోవడంతో ఆమె నిరాశ్రయురాలైంది. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మొవ్వ రామచంద్రరావు (రాము) దాతృత్వం తో ముందుకు వచ్చి 82,500 రూపాయల వ్యయంతో ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇంటి పనులు పూర్తి కావస్తున్న తరుణంలో ఎమ్మెల్యే కుమార్ రాజా రాముతో కలిసి ఆ గృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ పి-4 స్ఫూర్తితో ముందుకు వచ్చి బాధిత మహిళను ఆదుకుంటున్న రాము అభినందనీయుడని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పి-4 పథకం ప్రవేశపెట్టి బాధ్యత కుటుంబాలను ఆదుకుంటున్న విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటువంటి దాతలు పలువురికి ఆదర్శప్రాయంగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవాలయ పునః నిర్మాణానికి విరాళాలందించిన భక్తులు



**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెదమద్దాలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉద్దండ వేణుగోపాలస్వామి దేవాలయ పునఃనిర్మాణానికి గ్రామానికి చెందిన పలువురు దాతలు విరాళాలు అందించారు. గ్రామానికి చెందిన మిక్కిలినేని మధుసూదనరావు ధర్మపత్ని ప్రవడ లక్ష 116 రూపాయలు, మిక్కిలినేని కృష్ణవేణి జ్ఞాపకార్థం ఆమె భర్త శివరామకృష్ణ ప్రసాద్ కుటుంబ సభ్యులు 5,116 రూపాయలు విరాళాలను ఆదివారం ఆలయ మేనేజర్ జె. వెంకటేశ్వరరావుకు అందజేశారు. విరాళాలను అందించిన దాతలకు ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

## వైయస్సార్సీపి ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ

**పామర్రు మేజర్ న్యూస్ :** ఈ నెల 12వ తేదీన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నియోజకవర్గ కేంద్రాల్లో చేపట్టనున్న వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమం పోస్టర్ ను పామర్రులోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పామర్రు మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఈ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ మండల విద్యా డిక్టేటర్ తీరు మారదా?

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా విద్యాశాఖ నుండి ఏ విధమైన స్పందన లేకపోవడం తీవ్ర బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు మండలాలను శాసిస్తూ, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, "ఆమ్యామ్యాలే" పరమావధిగా, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురించేయడం "సబబా" అని పి ఆర్ టి యు ప్రశ్నించింది. కేవలం ఒకే వర్గాన్ని వెనకబెట్టుకొని, అల్లుడు వరసయిన ఒక ఉపాధ్యాయుడికే, అన్ని ఓడీలు, డ్యూటీలు వేస్తూ పబ్బం గడపడం, ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నిస్తున్నారు. సీనియర్లను పక్కనపెట్టి,95 శాతం పీహెచ్సీ ఉన్న సదరు అల్లుడు ఉపాధ్యాయునికి, అన్ని రకాల డ్యూటీలు వేసి, పాఠశాల విధుల నుండి తప్పించడం "సబభా" అని ప్రశ్నిస్తున్నారు. ఆ ముద్దుల అల్లుడు పనిచేస్తున్న పాఠశాలలో గ్రామస్తులు సైతం, అనేక ఆరోపణలు చేశారు. వాటిని తుంగలో తొక్కి ఈ మండల డిక్టేటర్ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నిస్తున్నారు. 95 శాతం పీహెచ్సీ ఉన్నప్పటికీ, ద్విచక్ర వాహనంపై డ్యూటీకి ఎలా వస్తారు? అని ప్రశ్నిస్తున్నారు. అతని పీహెచ్సీ పై కూడా సమగ్ర ఎంక్వైరీ వేయాలని కోరుతున్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యాశాఖను గాడిలో పెడతానని, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయ సంఘాలకు ఉపాధ్యాయులకు హామీ ఇవ్వడం జరిగింది. ఇటీవలే ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారిని, విద్యాశాఖ పనితీరును తెలుసుకుందుకు, సింగపూర్ పంపించడం కూడా జరుగుతోంది. ఇది అభినందించదగ్గ విషయమని పిఆర్టియు జిల్లా శాఖ పక్షాన మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

**కానీ...** కోడూరు, నాగాయలంక మండలంలో విద్యాశాఖ పనితీరు విచిత్ర వలయంలో చిక్కుకుందని, మండల విద్యాశాఖ అధికారి ఏది చెబితే దానికే, ఆమోదముద్ర పడుతోందని, ఇది హర్షించదగ్గ విషయం కాదని, పిఆర్టియు ఖండించింది. ఈ విద్యా సంవత్సరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా కోడూరు మండలం నుండి ఒక ఉపాధ్యాయుని అక్రమంగా, పంపించడం జరిగిందని, అప్పట్లో అనేక విమర్శలు రావడం వల్ల, ఆ ఉపాధ్యాయిని ఎంపిక రద్దు చేయడం జరిగిందని, అయినప్పటికీ సదరు మండల డిక్టేటర్ ఇప్పటికీ తన ప్రవర్తనా నియమావళిని మార్చుకోక ఇష్టారాజ్యంగా వ్యవహరించడం ఎంతవరకు న్యాయం? అని ప్రశ్నిస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసిన సదరు ఉపాధ్యాయుడు సరిగా పాఠశాలకు హాజరు కారని, పాఠశాల హాజరు పట్టీలో మెడికల్ లీవులు చూపిస్తున్నారని, నెలవారి జీతాలు మాత్రం టాంచన్ గా, సదరు ఉపాధ్యాయుడి అకౌంట్లో జమ అవుతున్నట్టు తెలిపారు. ఇలా ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేయడం న్యాయమేనా? అని పి ఆర్ టి యు ప్రశ్నిస్తోంది. ఈ మండల విద్యాశాఖ అధికారి "బాలోత్సవం" పేరుతో, ఉపాధ్యాయుల వద్ద నిధులను కలెక్ట్ చేసి, తన "బలోత్సవాన్ని" పెంచుకుంటున్నారని, తనకు అనుకూలమైన ఉపాధ్యాయులు పాఠశాలకు గైర్హాజరవుతున్నారని, తద్వారా విద్యా వ్యవస్థకు గండ్లు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సమగ్ర శిక్షలో ఏఎంఓ గా పనిచేసిన కాలంలో కూడా ఈ మండల డిక్టేటర్ పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చిన మాట వాస్తవం కాదా? అన్నారు. 117 జీవో ని కూడా తనకు కావలసిన ఉపాధ్యాయుల కోసం, తుంగలో తొక్కడం న్యాయమా? అని ప్రశ్నించారు. అనేక అక్రమాలకు తెర తీసి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు న్యాయం చేయకుండా, తన విధులను సక్రమంగా నిర్వర్తించకుండా, అధికారులను " కాకా " పట్టి వారికి "బాకా" ఊదుతూ, తనపై వచ్చిన ఎంక్వైరీలను ఎప్పటికప్పుడు బుట్ట దాఖలు చేయడంలో, చాణక్య నీతిని ప్రదర్శిస్తున్నారని పి ఆర్ టి యు శాఖ తీవ్రంగా ఆరోపించింది. జిల్లా ఉప విద్యాశాఖ అధికారి, వీరిపై ఎంక్వయిరీలు వేసినా ఇప్పటివరకు ఏ విధమైన న్యాయం చేకూరలేదని, వీరిపై వేసిన ఎంక్వయిరీలన్ని బుట్టదాకలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ మండల డిక్టేటర్ పై సమగ్ర విచారణ నిర్వహించి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు సరైన న్యాయం చేయాలని, లేనిచో త్వరలో తాము ప్రత్యక్ష కార్యాచరణకు దిగడం తథ్యమని హెచ్చరించారు.



## అంబేద్కర్ విగ్రహావిష్కరణ మరపురాని ఘట్టం



**పెదన, మేజర్ న్యూస్:** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అటువంటి మహానీయుడు విగ్రహావిష్కరణ చేసినందుకు తాను ఎంతో గర్వపడుతున్నానని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు పెడన మండలం కొప్పెర్ల గ్రామంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం నా జీవితంలో మరపురాని ఘట్టం అని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టించడం చాలా ఆనందంగా అనిపించింది అని, వేలాదిమంది అంబేద్కర్ అభిమానులు జై భీమ్ నినాదాలతో పాల్గొని ఈ వేడుకను చారిత్రాత్మకంగా మార్చారు అని అన్నారు. అంతేకాకుండా మన పిల్లల్ని బాగా చదివించుకోవాలని చదువుతోనే తలరాతలు మారుతాయి అని అప్పట్లోనే భావించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో మనకంటూ కొన్ని హక్కులను పొందుపరిచారని, నేడు మనం సమానత్వంతో జీవించడం, హక్కులను ఆస్వాదించడం అన్నీ అంబేద్కర్ కృషి ఫలితమే. ప్రజలందరి దేవుడైన అంబేద్కర్ ఆశయాలే నా రాజకీయ మార్గదర్శకం. ఆయన చూపిన దారిలోనే ప్రజల కోసం, సమాజం కోసం నేను నిరంతరం కృషి చేస్తానని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు దళిత సంఘాల నాయకులు, జిల్లాలోని అంబేద్కర్ అభిమాన సంఘాల నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వేలాది మంది యువత నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఆర్థికసాయాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వసంత వెంకట కృష్ణప్రసాదు ఆదేశానుసారం జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు, లంక నాగేశ్వరరావు ( నాని) ఆయా గ్రామాలకు వెళ్లి అందజేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి, జి.కొండూరు మండల కేంద్రానికి చెందిన ముత్యాల వీరాంజనేయ నాగ శరత్ కుమార్, ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో వైద్య చికిత్సలు చేయించుకున్నారు.తమ వైద్య చికిత్సలకు సంబంధించి ఆర్థిక సాయం మంజూరు చేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ దృష్టికి తీసుకురాగా, ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ వెంటనే స్పందించారు. సత్వరమే ముఖ్యమంత్రి సహాయనిధి (సి.ఎం.ఆర్.ఎఫ్) నుంచి ఆర్థికసాయం మంజూరు చేయించారు. జి.కొండూరు మండల కేంద్రానికి చెందిన ముత్యాల వీరాంజనేయ నాగ శరత్ కుమార్ కి రూ. 42,200/- లు, సాయం చెక్కు రూపంలో మంజూరు కాగా, వారికి మండల తెదేపా ఆధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అందజేశారు. చెక్కుతో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపిన లేఖను కూడా వారికి అందజేశారు, ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు, జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ కుమార్, మందాడి కోటేశ్వరరావు, పజ్జూరు వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీశ్రీ తల్లి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన తోట్లవల్లూరు గ్రామంలో సీనియర్ తెలుగు మహిళ ఈడుపుగంటి లక్ష్మీశ్రీ తల్లి మరణించగా ఆదివారం పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆమె పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాడీ బిల్డర్ ప్రశాంత్‌కు ఘన సన్మానం.

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక సన్ స్టార్ స్కూల్ లో ప్రాంగణంలో ఆదివారం జరిగిన అభినందన సభ లో బాడీ బిల్డింగ్ లో మిస్టర్ ఆంధ్ర గా స్థానం సాధించిన బీరం ప్రశాంత్ ను స్టార్ విద్యాసంస్థల ఫౌండర్ మెంటర్ పి.శ్రీరామ్, డైరెక్టర్ బి.అయ్యప్ప స్వామి, అభినందిస్తూ దుశ్శాలువా కప్పి, స్మారక ఫ్రేమ్ ను బహూకరించారు. ప్రశాంత్, జాతీయ స్థాయికి వెళ్ళాలని ప్రోత్సహిస్తూ 10,000 రూపాయలను మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున అందచేయటం జరిగింది.

## నాగేశ్వరరావు మృతదేహానికి ఎమ్మెల్యే నివాళి

**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చాగంటిపాడు గ్రామంలో నిమ్మకూరి నాగేశ్వరరావు(పంతులు) మరణించగా ఆదివారం ఆయన పార్థివదేహానికి పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరామ ప్రసాద్, పార్టీ నాయకులు కళ్లెం వంశీకృష్ణారెడ్డి, చాట్ల రమేష్ తదితరులతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓణీలు పంచలు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఓణీలు, పంచల వేడుకల్లో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. మైలవరం మండలంలోని చంద్రగూడెం గ్రామానికి చెందిన చి. కారుణ్య శివశ్రీ & చి.రోహిత్ సాయి ఓణీలు, పంచల వేడుకల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆదివారం పాల్గొన్నారు. చిన్నారులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్:** వివిధ ప్రాంతాల్లో ఉద్యోగ, వ్యాపారాల్లో స్థిరపడిన సెంట్ జేవియర్ స్కూల్, ఏలూరుకు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. బాపులపాడు మండలం బొమ్ములూరు గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి మల్లంపాటి అమర్ కుమార్ అధ్వర్యంలో ఆదివారం 1981-82 సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు 42 సంవత్సరాల తరువాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు.చిన్ననాటి జ్ఞాపకాలను మధుర స్మృతులను గుర్తుచేసుకుంటూ అత్మీయంగా పలకరించుకుంటూ అప్పటి అల్లరి చేష్టలను గర్తుచేసుకున్నారు.ఒకరికొకరు యెగక్షేమాలను అడిగి తెలుసు కుంటూ ఫోటోలు దిగుతూ ఉల్లాసంగా, అప్యాయంగా పలకరించుకున్నారు. తమ బ్యాచ్లో ఎవరికి అవసరమైనా అందరం కలిసికట్టుగా సహాయసహ కారాలను అందించుకుందామంటూ ప్రతి సంవత్సరం కలుకునేలా కార్యాచరణను రూపొందించారు.ఈ కార్యక్రమంలో పోలిమెట్ల మోషేబాబు,తణుకు వెంకట సుబ్బారావు,బట్టు సుధాకర్, మల్లంపాటి అమరేకుమార్, రామ్మూర్తి, టీ.శ్రీనివాస్లు ఏర్పాట్లను పర్యవేక్షించారు. 40మంది పూర్వ విద్యార్థులు ఉల్లాసకర వాతావరణంలో ఆహ్లాదంగా అత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

# 104 సిబ్బంది సమస్యలను పరిష్కరించండి

**పామర్రు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 104 వాహనాల్లో పనిచేస్తున్న సిబ్బంది చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వి.ఆర్.ఫణికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ 104 ఎంఎంయు ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) కృష్ణా జిల్లా జనరల్ బాడీ సమావేశం ఆదివారం పామర్రు సిఐటియు కార్యాలయంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎ.మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.ఆర్.ఫణికుమార్ మాట్లాడుతూ గత కాంట్రాక్టు కంపెనీ "అరబిందో" నుండి రావలసిన గ్రాడ్యుటి, ఇఎల్ బకాయిలను ప్రభుత్వ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ఇప్పించాలని, ప్రస్తుత యజమాన్యం "భవ్య హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ కూడా ఇప్పటివరకు నియామక పత్రాలు, పే స్లిప్పులు ఇవ్వకుండా ఉద్యోగుల మీద తీవ్రమైన ఒత్తిడి చేస్తూ పని చేయించుకుంటున్నదని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం జోక్యం చేసుకొని యజమాన్యం, యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. యూనియన్ జనరల్ సెక్రెటరీ డి.వినయ్ మాట్లాడుతూ 104 సంస్థలో ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయాలని, అదనపు భారం తగ్గించాలని, 104 లో ఫార్మసిస్టులను నియమించాలని, అవుట్ సోర్సింగ్ జీవో 7 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన డ్రైవర్లకు స్లాబ్ అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ లకు సంబంధించి యజమాన్యం వాటా సక్రమంగా చెల్లించాలని,



ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు వాటర్ క్లోరిన్ డ్రగ్ నిర్వహణ లాంటి పనుల నుండి మినహాయింపు ఇవ్వాలని, వాహనాలకు ఇన్సూరెన్స్, ఫిట్నెస్ లు వెంటనే చేయించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఓ.గంగాధర్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనం 26,000 రూపాయలు సాధించేవరకు, న్యాయంగా వారికి రావలసిన బకాయిలు, హక్కుల కోసం నిరంతరం పోరాడాలని, అలాగే డిసెంబర్ 31 నుంచి జనవరి 4, 2026 విశాఖపట్నం లో జరిగే సిఐటియు ఆల్ ఇండియా మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 104 కార్మికుల హక్కుల సాధన కోసం వారు చేసే పోరాటాలకు సిఐటియు పూర్తి మద్దతునిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని మండలాల 104 సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధిలో పట్టణ ప్రణాళిక విభాగం కీలకం

**విధుల నిర్వాహణలో అనేక ఒత్తిడులు, సవాళ్లను ఎదుర్కోవాలి**

**ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు**

**ఎలాంటి సమస్య వచ్చినా ముందుగా గుర్తుకు వచ్చేది పట్టణ ప్రణాళిక విభాగమే..**

**జోనల్ అధ్యక్షులు వసీంబేగ్**




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** అభివృద్ధిలో పట్టణ ప్రణాళిక విభాగం కీలకమైయ్యిందని, క్షేత్రస్థాయి విధుల నిర్వాహణలో అనేక ఒత్తిడులు, సవాళ్లను ఎదుర్కొవాల్సి వస్తుందని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం నగరంలోని ఓ హోటల్లో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్‌కు క్షేత్రస్థాయి సిబ్బంది కొరత ఉందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా బిల్డింగ్ ఇన్స్పెక్టర్ పోస్టులు భర్తీ కావటం లేదని, పట్టణాల్లో ప్లానింగ్ సెక్రటరీలకు బిల్డింగ్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతులు కలిపిస్తే క్షేత్రస్థాయి సమస్యలు పరిష్కారమవుతా యని పేర్కొన్నారు. జాతీయ రహదారులు, పోర్టులు ఎయిర్‌పోర్టులు అభివృద్ధి జరిగితే వాటికి కనెక్టింగ్ రోడ్లు నిర్మాణానికి ప్రణాళిక విభాగం తీసుకునే చర్యలని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పదోన్నతుల కూడా ప్రభుత్వ పెద్దల సహకారంతో పారదర్శకంగా జరి గాయని అన్నారు. సభ్యులకు గ్రూప్ ఇన్స్యూరెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే గ్రామ/వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులకు నూతనంగా సర్వీస్ రూల్స్ ఏర్పాటుపై ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇవ్వాలని పేర్కొన్నారు. అసోసియేషన్ కార్యదర్శి మోహన్ బాబు మాట్లాడుతూ అసోసియేషన్‌ను మరింత సమర్ధవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తున్నామని, తాము ప్రతి మూడునెలలకు ఓ మారు సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తున్నామని, సభ్యుల సమస్యలపై ప్రభుత్వంతో చర్చించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ డైరీ రూపకల్పనపై సూచనలు చేశారు. జోనల్ అధ్యక్షులు వసీంబేగ్ మాట్లాడుతూ నగరాల్లో పట్టణ ప్రణాళిక విభాగంపైనే అధికంగా ఒత్తిడి ఉంటుందని, నగర పౌరులకు ఎలాంటి సమస్య ఉత్పన్నమైనా ముందుగా ఈ విభాగమే గుర్తుకు వస్తుందని అన్నారు. విజయవాడ నగరంనకు 25 ఏళ్లక్రితం మాస్టర్ ప్లాన్ జరిగిందని, ఇప్పుడు మళ్లీ జరుగుతుందని రోడ్లు-డ్రైనేజీలు ఎంతమేరకు విస్తీర్ణం జరగాలని, కొత్తరోడ్లు వేయటానికి ప్రణాళికబద్దంగా ముందుకెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తార్, ఆర్డీడీపీ నాయుడు, నాలుగో జోన్ అధ్యక్షులు రమణ మూర్తి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, జీ కృష్ణ, రతన్ రాజు, టీపీఎస్ సునీత, మతిన్ పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# ఇళయరాజా దేశానికి సాంస్కృతిక ఆభరణం

**మర్యాదపూర్వకంగా కలిసిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు., ఎంపీ కేశినేని శివనాథ్**

**ఇళయరాజాకు సన్మానం, కొండపల్లి బొమ్మ బహుకరణ**

**నగరప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్**



**విజయవాడ, మేజర్ న్యూస్ :** సినీ సంగీత సామ్రాజ్యానికి రారాజు ఇళయరాజా విజయవాడలో కాన్సర్ట్ నిర్వహించినందుకు నగర ప్రజల తరుపున ఎంపీ కేశినేని శివనాథ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ బందర్ రోడ్డులోని జీఆర్టీ గ్రాండ్ హోటల్‌లో ఆదివారం మ్యూజిక్ మాస్ట్రో, రాజ్యసభ సభ్యుడు ఇళయరాజాను డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇళయరాజాకు పుష్పగుచ్ఛం అందజేయటంతో పాటు, శాలువా కప్పి సన్మానించి కొండపల్లి బొమ్మ బహుకరించారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. “ఇళయరాజా దేశానికి సాంస్కృతిక ఆభరణం. ఆయన సంగీతం భావోద్వేగాల భాష. సంగీతం అంటే ఇళయరాజా... మెలోడీ అంటే రాజా... భావం అంటే ఆయన సృష్టి. ‘ఇళయరాజా’ అనే పేరు వినగానే మనసు మోగే స్వరాల ప్రేరణా గాథ మన ముందుకొస్తుంది,” అని పేర్కొన్నారు. భారతీయ సంగీత చరిత్రలో అజరామరమైన స్వరకర్తగా ఇళయరాజా గుర్తింపు పొందారని ఎంపీ శివనాథ్ తెలిపారు. “ఇళయరాజా” గీతాలు తరతరాల మనసుల్లో మెలోడీ మంత్రాలుగా నిలిచిపోయాయి. ఆయన సృష్టి విశ్వవ్యాప్తమైందని, భారతీయ సంగీతాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన లెజెండరీ కంపోజర్ ఇళయరాజాకి సంగీత ప్రపంచం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది,” అని అన్నారు. వెయ్యికి పైగా సినిమాలకు సంగీతం సమకూర్చిన సంగీత మాంత్రికుడు ఇళయరాజా ప్రతిభకు ప్రపంచం సాక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశంసించారు. ఇళయరాజా వ్యక్తిత్వం, ఆయన సంగీతం రెండూ భారతీయ సంస్కృతికి సజీవ చిహ్నాలు, అని ఎంపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ సోదరి కేశినేని శ్రీదేవిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలు ప్రయివేటీకరణకి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ







**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీలు ప్రయివేటీకరణకి వ్యతిరంగా వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు తూ ర్పు నియోజకవర్గం ఇంచార్జ్ దేవినేని అవినాష్ నాయకత్వంలో 15 వ డివిజన్ తరుపున వైఎస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి విజయవాడ మాజీ డిప్యూటీ మే యర్ ఆళ్ల చెల్లారావు, విజయవాడ డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం 15 డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతారామయ్య,చిన్న, భుజంగ రావు, బాలాజీ, రాజు, డివి సత్యనారాయణ, మూర్ల నాగభూషణ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్డిగూడెం ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్.శ్రీను



**రెడ్డిగూడెం, నవంబర్ 9, మేజర్ న్యూస్ :** రెడ్డిగూడెం మండల ఎస్సైగా ఎస్ శ్రీను ఆదివారం బాధ్యతలు చేపట్టారు. సాదరణ బదిలీల భాగంగా గంపలగూడెం నుండి రెడ్డిగూడెం వచ్చినట్టు ఆయన తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు, పేకాటలు, కోడి పందాలు పై ఉపేక్షించేది లేదని తెలిపారు. రెడ్డిగూడెం మండలంలో పరిస్థితులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారని అన్నారు. శాంతిభద్రతల విషయమై ప్రజలందరూ సహకరించాలని కోరారు.

## పరిమి సింధూర ఆర్ధిక సహాయం...



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలో ఎవరికైనా కష్టం వచ్చిందని తెలిస్తే చాలు, వారికి నిత్యం అందుబాటులో ఉండి ఆర్దికంగా అందరికి సహాయం అందించటంలో మాజీ సర్పంచ్ పరిమి రమేష్ కోడలు పరిమి సింధూర వంశీ కుటుంబమే ముందుంటుంది. శాంతినగర్ లో ఉంటున్న కట్టుకూరి అప్పారావుకు మిషన్ లో చేయిపడి ప్రమాదం వాటిల్లిందని తెలుసుకొని అలాగే నెహ్రూ నగర్ కు చెందిన లంకపల్లి శ్రీనుకు యాక్సిడెంట్ జరిగిందని తెలియగా,అదే గ్రామానికి చెందిన టైలర్ దుర్గారావు తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్నాడని చెప్పటంతో ఈరోజు వారి ఇళ్లకు వెళ్ళిపరామర్శించి, కుటుంబాలకు ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ పరిమి రమేష్ కోడలు పరిమి సింధూర తదితరులు పాల్గొన్నారు.

## హై స్కూల్ దగ్గర ప్రమాదభరితంగా వున్న చెట్టును తొలగించిన పంచాయతీ సిబ్బంది



**రెడ్డిగూడెం, నవంబర్ 9, మేజర్ న్యూస్ :** రెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో ఎండిన చెట్టు యొక్క కొమ్మలు ఆర్ అండ్ బి రోడ్డు వైపు వాలి ఉండటంవల్ల విజయవాడ టు విస్సన్నపేట వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు నిత్యం రద్దీగా ఉండటమే కాకుండా హై స్కూల్, నారాయణ స్కూల్ పిల్లలు నిత్యం రాకపోకలు సాగిస్తూ ఉంటారు, వారి భద్రత దృష్ట్యా ఆదివారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆ చెట్టును కింద వరకు తొలగించడమైనదని పంచాయితీ కార్యదర్శి ఎస్ రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం ఉపసర్పంచ్ కొండపల్లి వెంకటేశ్వరరావు (బాబు),ఆర్ఐ గంధం పుల్లయ్య,విఆర్ఓ రమేష్ నాయక్, పంచాయతీ సిబ్బంది పాల్గొనడమైనది.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999